Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 147 Issue No : 147 | సోమవారం Monday | సెప్టెంబర్ 14, 2026 14 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana










## మంగినపూడి సాగరతీరంలో

# వైభవంగా మహాగణపతి ఉత్సవాలు

- 10 రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- భక్తులకు విస్తృత ఏర్పాట్లు
- రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :

మంగినపూడి బీచ్ సాగరతీరంలో మహాగణపతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆదివారం మంగినపూడి బీచ్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఉత్సవాల ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్, పర్యాటక అభివృద్ధి ప్రణాళికలను ఆయన వివరించారు.లోకకల్యాణం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ 63 అడుగుల సాగరతీర మహాగణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. విగ్రహాన్ని ప్రముఖ శిల్పులు రాజన్, రాజేంద్రన్ సుమారు రెండు నెలల పాటు శ్రమించి రూపొందించారని చెప్పారు. మహాగణపతితో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ కనకదుర్గమ్మ, సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి, భద్రాద్రి రాములవారి ఆలయాల నమూనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని, చివరి రోజుల్లో మరిన్ని హోమకుండాలతో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు, స్వామీజీలు పాల్గొంటారని చెప్పారు. భక్తుల కోసం సుమారు 50 స్టాళ్లు, భక్తి కార్యక్రమాలకు ప్రత్యేక వేదిక, ప్రసాదాల పంపిణీ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్లు, వన్‌వే విధానం, పార్కింగ్ ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. గతంలో బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఎదురైన ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు ప్రణాళిక రూపొందించామన్నారు. లైటింగ్, వాచ్ టవర్లు, భద్రతా సిబ్బంది, తాగునీరు, వాష్‌రూమ్‌లు, వైద్య సేవలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.మంగినపూడి ప్రాంతాన్ని భవిష్యత్తులో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. స్వదేశీ దర్శన్ పథకం కింద సుమారు రూ.100 కోట్లతో పర్యాటక గ్రామం ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయని చెప్పారు. పర్యాటక సంస్థలు, ప్రైవేట్ సంస్థల నుంచి పెట్టుబడులకు ఆసక్తి వ్యక్తమవుతోందని, భవిష్యత్తులో గోల్ఫ్ కోర్స్, స్టూడియోలు, రిసార్టులు తదితర పర్యాటక ప్రాజెక్టులకు అవకాశం కల్పించేలా సుమారు 750 ఎకరాల భూమిని గుర్తించినట్లు తెలిపారు.సాగరతీరంలో అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను కూడా ప్రోత్సహించనున్నామని, పారాగ్లైడింగ్, జెట్ స్పీడ్ బోట్లు వంటి కార్యక్రమాలను అనుమతులు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి నెలా, ప్రతి వారాంతంలో వివిధ పర్యాటక,

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా భవిష్యత్ క్యాలెండర్ రూపొందిస్తున్నామని తెలిపారు.మంగినపూడి బీచ్‌లో పర్యాటకుల సౌకర్యార్థం గ్రీనరీ, ఫెన్సింగ్, ఆర్ఓ ప్లాంట్, డ్రెస్సింగ్ రూమ్‌లు, షవర్లు, కాఫీ క్లబ్‌తో కూడిన ఆధునిక వాష్‌రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. బీచ్ భద్రత కోసం శిక్షణ పొందిన స్విమ్మర్లను కూడా అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.మహాగణపతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు మంగినపూడి పర్యాటక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాగణపతిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆహ్వానించారు. ఈ సమావేశంలో డీసీఎమ్ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఉత్సవ కమిటీ చైర్మన్ చలమలశెట్టి నరసింహారావు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## వినాయక చవితి శుభాకాంక్షలు



**మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షించుకుందాము**

విఘ్నాలను తొలగించి, శుభాలను ప్రసాదించే పర్వదినం వినాయక చవితి. అందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. దేశ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు. ప్రకృతిని దైవ స్వరూపంగా భావించి, నదులను, వృక్షాలను, పర్వతాలను, జీవరాశులను గౌరవించడం మన సంస్కృతిలో అంతర్భాగం. తొలి పూజలందుకునే వినాయకుడి అర్చనలో ఉపయోగించే పత్రి, పుష్పాలు... వృక్ష సంపదతో ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతాయి. వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని కోరుకుంటున్నాను. సంప్రదాయబద్ధంగా మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాము. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను.

- నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 147 Issue No : 147 | సోమవారం Monday | సెప్టెంబర్ 14, 2026 14 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీ : 3 Page : 3 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



ఎడిటర్ :
రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి




## వారి గళాన్ని వినిపిస్తున్నాం..

# అందుకే బ్రిక్స్‌పై నమ్మకం

- ప్రధాని మోదీ
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ
- అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పరస్పర పూరకాలని స్పష్టం చేసిన ప్రధాని
- భిన్నత్వమే తమ బలమని, సహకారమే స్ఫూర్తి అని వ్యాఖ్య
- స్మార్ట్ గ్రిడ్లు, వ్యవసాయ రంగాల్లో కీలక కేంద్రాల ఏర్పాటును ప్రకటించిన మోదీ

న్యూఢిల్లీ : బ్రిక్స్ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్నామని, అందుకే ఆ దేశాలకు ఈ కూటమిపై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ బలానికి మూలమని ఆయన ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. ఈ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలు, అనుభవాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నందునే వాటి నమ్మకాన్ని చూరగొన్నామని తెలిపారు."నా వ్యక్తిగత అనుభవం నుంచి చెబుతున్నాను, బ్రిక్స్ పట్ల గ్లోబల్ సౌత్ దేశాల విశ్వాసం పెరిగింది. ఎందుకంటే వారి గొంతు ఇక్కడ వినిపిస్తుంది, వారి అనుభవాలను గౌరవిస్తాం. పరిష్కారాలను కేవలం వారి కోసం మాత్రమే కాకుండా, వారితో కలిసి రూపొందిస్తాం. మా భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ అసలైన బలం" అని ప్రధాని మోదీ వివరించారు. ఈ వేదికపై విభిన్న దేశాల మధ్య సహకారం ప్రపంచ పురోగతికి, మానవాళి శ్రేయస్సుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

2 పేజీలో..






## వైసీపీలో కీలక మార్పులు..

### పలువురికి కొత్త బాధ్యతలు అప్పగించిన జగన్

- వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తల పదవుల్లో మార్పులు
- వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డిలకు కీలక బాధ్యతలు
- రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా బీరక సురేంద్రబాబు
- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా పోరాట కమిటీ ఏర్పాటు
- న్యాయ పోరాటం కోసం ప్రత్యేకంగా లీగల్ సెల్ నియామకం

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి.



## మహాగణపతి ఉత్సవాలకు మంగినపూడి బీచ్ ముస్తాబు

- అధికారులు చివరి వరకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం : మంగినపూడి బీచ్ తీరంలో నేటి నుంచి 11 రోజుల పాటు నిర్వహించనున్న మహాగణపతి ఉత్సవాలను అత్యంత ఘనంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

- మిగతా 2లో..

## ఎల్-నినోను ఎదుర్కొనేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు



- తేమ ఒత్తిడిలో ఉన్న ప్రతి పంటను కాపాడాలి..
- అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరునూ వినియోగించాలి
- రైతులకు అండగా ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- 284 మండలాల్లో పంటల పరిస్థితిపై నిరంతర పర్యవేక్షణ
- 2.44 లక్షల హెక్టార్లలో పంటలపై ప్రభావం.. రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి
- పంట ఆరోగ్య వివరాల నమోదులో పెండింగ్‌ను వేగంగా పూర్తి చేయాలి
- ప్రత్యామ్నాయ, తక్కువ నీటి అవసరమయ్యే పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలి
- వ్యవసాయ, జలవనరుల శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొని, తేమ ఒత్తిడికి గురవుతున్న పంటలను కాపాడేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్-నినో పరిస్థితులు, వర్షపాతం, ఖరీఫ్ సాగు, పంటలపై ప్రభావం, పంట ఆరోగ్య పరిస్థితి, ప్రత్యామ్నాయ పంటల సాగు, అందుబాటులో ఉన్న నీటి వనరులతో పంటలను కాపాడేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆదివారం మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### వర్షాలతో అంటువ్యాధుల ముప్పు పెరగకుండా అప్రమత్తం

- మలేరియా, డెంగ్యూ జ్వరాల తగ్గుదలకు క్షేత్రస్థాయిలో చర్యలు ముమ్మరం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : వర్షాల నేపథ్యంలో అంటువ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలో మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, టైఫాయిడ్, నీరు--ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పరిస్థితిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు కేసులు పెరుగుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా మలేరియా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లల నిర్మూలనను ముమ్మరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

- మిగతా 2లో..




## శాస్త్రోక్తంగా దసరా మహోత్సవాల క్యూలైన్ల పనులకు శ్రీకారం

- ఆనవాయితీ ప్రకారం వినాయకుడి గుడి, ఘాట్ రోడ్డు వద్ద ప్రత్యేక పూజలు
- ఆలయ స్థానాచార్యుల ఆధ్వర్యంలో పూజా క్రతువుల్లో పాల్గొన్న ఈవో వి.కె. శీనా నాయక్



ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి : విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 'శ్రీ పరాభవ నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు-2026' ఏర్పాట్లలో భాగంగా భక్తుల క్యూలైన్ల నిర్మాణ పనులను ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

2 పేజీలో..



## భారతదేశంలో 80శాతం మంది మాంసాహారులే

- రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : భారతదేశంలో 80శాతం మంది మాంసాహారు లేనని, భారతీయ మాంసాహార వంటకాలు చాలా రుచికరంగా ఉంటాయని లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న నేతలు, ప్రతినిధుల కోసం ప్రధాని మోడీ శనివారం 'భారత్ మండపం'లో పూర్తి శాఖాహార విందును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

2 పేజీలో..

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,బనగానపల్లి : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించాలనే లక్ష్యంతో బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను మంత్రికి నేరుగా వివరించారు.



ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మంత్రి ప్రతి సమస్యను ఓపికగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు.

- మిగతా 2లో..

# ప్రజాభూమి

సోమవారం, సెప్టెంబర్ 14, 2026




# ఎల్-నినోను ఎదుర్కొనేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు

తేమ ఒత్తిడికి గురైన ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ప్రతి నీటి వనరునూ సద్వినియోగం చేసుకుని పంటలను కాపాడేందుకు రక్షక తడులు అందించాలని వ్యవసాయ, జలవనరుల శాఖల అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అవసరమైన చోట తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో జూన్ 1 నుంచి సెప్టెంబర్ 12 వరకు సాధారణంగా 476.1 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 218.2 మి.మీ. మాత్రమే నమోదైందని అధికారులు మంత్రికి వివరించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 54.2 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వర్షాభావ ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు.ఖరీఫ్-2026లో సెప్టెంబర్ 12 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 26.50 లక్షల హెక్టార్లలో పంటలు సాగయ్యాయని అధికారులు తెలిపారు. ఇది సాధారణ సాగు విస్తీర్ణంలో 74 శాతం కాగా, గత ఏడాది ఇదే తేదీ నాటి సాగుతో పోలిస్తే 78 శాతంగా ఉందన్నారు. ప్రధాన పంటల్లో వరి 12.01 లక్షల హెక్టార్లు, పత్తి 4.11 లక్షల హెక్టార్లు, కంది 2.63 లక్షల హెక్టార్లు, వేరుశనగ 1.47 లక్షల హెక్టార్లు, మొక్కజొన్న 1.08 లక్షల హెక్టార్లలో సాగైనట్లు వివరించారు. ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలోని 284 మండలాలు, 1,792 ఆర్ఎస్కేలు/గ్రామాల పరిధిలో పంటలపై ప్రభావం నమోదైనట్లు సమావేశంలో అధికారులు వెల్లడించారు. మొత్తం 2,44,443 హెక్టార్లలో పంటలు వివిధ స్థాయుల్లో ప్రభావితమైనట్లు తెలిపారు. ఇందులో 1,92,387 హెక్టార్లలో తేమ ఒత్తిడి, 41,474 హెక్టార్లలో పంటలు వాడిపోవడం, మరో 10,582 హెక్టార్లలో పంటలు ఎండిపోవడం నమోదైనట్లు వివరించారు.ఈ పరిస్థితిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ తేమ ఒత్తిడిలో ఉన్న పంటలను సాధ్యమైనంత వరకు కాపాడటమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు ఎప్పటికప్పుడు అందించాలని, అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.జిల్లాల వారీగా కర్నూలు జిల్లాలో అత్యధికంగా 1,09,255 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 80,751 హెక్టార్లు, అనంతపురం జిల్లాలో 32,456 హెక్టార్లలో పంటలు ప్రభావితమైనట్లు అధికారులు తెలిపారు. ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో వ్యవసాయ, జలవనరుల శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. పంటల వారీగా కంది 74,301 హెక్టార్లు, పత్తి 73,733 హెక్టార్లు, వేరుశనగ 25,818 హెక్టార్లు, మొక్కజొన్న 24,819 హెక్టార్లు, వరి 18,443 హెక్టార్లలో ప్రభావితమైనట్లు సమావేశంలో వివరించారు.

**99.76 శాతం ప్లాట్ల సర్వే పూర్తి :** ఈ-పంట, వీడజు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.7558 కోట్ల ప్లాట్లలో 2.7493 కోట్ల ప్లాట్ల సర్వే పూర్తయిందని, తద్వారా 99.76 శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. కేవలం 65,233 ప్లాట్లు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన సర్వేను కూడా త్వరితగతిన పూర్తి చేసి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. పంట ఆరోగ్య వివరాలకు సంబంధించి 1.082 కోట్ల ప్లాట్లలో వివరాలు నవీకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు 98.10 లక్షల ప్లాట్లలో నవీకరణ పూర్తయిందని అధికారులు వివరించారు. ఇంకా 10.10 లక్షల ప్లాట్లు, అంటే 9.34 శాతం పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు.దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ పంట ఆరోగ్య వివరాల నమోదు కేవలం గణాంకాల కోసం కాకుండా, ఏ ప్రాంతంలో ఏ పంటకు ఎలాంటి సమస్య ఉందో గుర్తించి సకాలంలో రైతుకు సహాయం అందించేందుకు అత్యంత కీలకమన్నారు. ప్రతి ప్లాట్‌లో పంట ఆరోగ్యాన్ని పర్యవేక్షించి, పెండింగ్‌లో ఉన్న వివరాల నవీకరణను వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఇప్పటివరకు 34,567 హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు చేపట్టినట్లు అధికారులు వివరించగా, ఇంకా 95,112 హెక్టార్లను కవర్ చేయాల్సి ఉందన్నారు. తక్కువ నీటి అవసరమయ్యే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంటలను గుర్తించి రైతులను ప్రోత్సహించాలని మంత్రి ఆదేశించారు. రైతులకు విత్తనాలు, సాంకేతిక సలహాలు సహా అవసరమైన సహకారం అందుబాటులో ఉంచాలని సూచించారు.

**వ్యవసాయ--జలవనరుల శాఖల మధ్య నిరంతర సమన్వయం** :తేమ ఒత్తిడికి గురైన పంటలకు అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించి రక్షక తడులు అందించడంపై వ్యవసాయ, జలవనరుల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఏ ప్రాంతంలో పంటకు నీరు అత్యవసరమో గుర్తించాలి. అందుబాటులో ఉన్న నీటిని ప్రాధాన్యతా క్రమంలో వినియోగించాలి. సాధ్యమైన ప్రతి పంటను కాపాడాలి. రైతుకు ప్రభుత్వం అండగా ఉందనే భరోసా క్షేత్రస్థాయిలో కనిపించాలి అని మంత్రి స్పష్టం చేశారు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల కింద సాగు చేసే రైతులు వరికాకుండా ఆరుతడి పంటలను పండించాలని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్-నినో పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణను ఎప్పటికప్పుడు మార్చుకుంటూ రైతుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు దిశానిర్దేశం చేశారు.ఈ ఉన్నతస్థాయి సమీక్షలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వ్యవసాయ--సహకార శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ రాజుని కుమారి, మత్స్య శాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్, జలవనరుల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్, జలవనరుల శాఖ కార్యదర్శి, ఐఏఎస్ రాజమౌళి, వ్యవసాయ, జలవనరుల శాఖలకు చెందిన వివిధ విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## వైసీపీలో కీలక మార్పులు..

తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు.ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ-2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు.డీఎస్సీ పోరాట కమిటీలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తమడం కల్పలత, పానుగంటి చైతన్య, రవిచంద్ర ఉండగా.. లీగల్ సెల్‌లో పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జీవీఎస్ కిషోర్‌లను సభ్యులుగా నియమించారు.

# శాస్త్రోక్తంగా దసరా మహోత్సవాల క్యూలైన్ల పనులకు శ్రీకారం.

ప్రతి సంవత్సరం దసరా మహోత్సవాల సందర్భంగా క్యూలైన్లు ప్రారంభమయ్యే వన్ టౌన్ వినాయక గుడి వద్ద విఘ్నేశ్వర పూజ నిర్వహించి పనులు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆలయ వైదిక కమిటీ నిర్ణయించిన శుభ ముహూర్తాన ఉదయం 7:30 గంటలకు పనులకు అంకురార్పణ చేశారు.

కెనాల్ రోడ్ వినాయక గుడి ప్రాంగణం వద్ద మరియు ఘాట్ రోడ్డు ప్రారంభ ప్రాంతంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పండితులు గణపతి పూజ తదితర వైదిక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్ర పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి క్యూలైన్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించి, ఉత్సవాలు నిర్విఘ్నంగా, విజయవంతంగా సాగాలని గణనాథుని ప్రార్థించారు.

ఈ సందర్భంగా ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రులకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, బారికేడ్లు, చలువ పందిళ్లు, తాగునీరు ఏర్పాటు తదితర పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల నుండి వచ్చిన ఆదేశాలు పాటించి సకాలంలో పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్. రమాదేవి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, రవీంద్ర, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మస్తాన్ తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





### వారి గళాన్ని వినిపిస్తున్నాం..

## అందుకే బ్రిక్స్‌పై నమ్మకం

ఈ సందర్భంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. "భారతీయ నాగరికతలో ప్రకృతికి తల్లి స్థానం ఇచ్చాం. శతాబ్దాలుగా, అభివృద్ధి, పర్యావరణం అనేవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయాలు కాదని, అవి పరస్పర పూరకాలు అనే బలమైన నమ్మకం మాది" అని మోదీ అన్నారు. భవిష్యత్ తరాల పట్ల తమ బాధ్యతను గుర్తిస్తూ మానవాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించడంపై బ్రిక్స్ దృష్టి సారించిందని తెలిపారు. బ్రిక్స్ ఫ్రేమ్‌వర్క్‌లో చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించారు. "స్వచ్ఛ ఇంధన వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమర్థవంతంగా, అందుబాటులోకి తెచ్చేందుకు స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వల కోసం 'బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశాం" అని వెల్లడించారు. అదేవిధంగా, వ్యవసాయం, వాతావరణ మార్పుల అనుసరణ, పర్యావరణ సుస్థిరత వంటి రంగాల్లో సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రంతో అనుసంధానించడం ఎంతో ముఖ్యమని అన్నారు. "వ్యవసాయ పర్యావరణం, పునరుత్పాదక వ్యవసాయం కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్.. సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో కలుపుతాయి" అని పేర్కొన్నారు. "మనమంతా విభిన్న వాస్తవికతలతో ముడిపడి ఉండవచ్చు, కానీ సహకారంతో కలిసికట్టుగా ఎదుగుతాం, మానవాళి కోసం వికసిస్తాం. మన భిన్నత్వమే మన గుర్తింపుగా, మన సహకారమే మన స్ఫూర్తిగా నిలవాలి. మన పురోగతి సమస్త మానవాళికి సేవ చేయాలి" అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# మహాగణపతి ఉత్సవాలకు మంగినపూడి బీచ్ ముస్తాబు



ఆదివారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, ఇతర అధికారులతో కలిసి మంగినపూడి బీచ్‌ను సందర్శించి మహాగణపతి ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా 63 అడుగుల మహాగణపతి విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తి అయ్యి అంతా సిద్ధమైనట్టు తెలిపారు.ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు, సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, బ్యారికేడింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. భక్తులకు తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బీచ్ పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నిరంతరం పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఉత్సవ ప్రాంగణంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, స్టాల్స్ ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలపై కూడా మంత్రి అధికారులతో సమీక్షించారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా గణనాథుని ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మంత్రి వెంట ఏఎస్పి వీవీ నాయుడు, బందరు ఆర్డీవో కే సాంబశివరావు, కార్యక్రమ నిర్వహణ నోడల్ అధికారి డిఆర్డిఏ పీడీ హరిహరినాథ్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సాంబశివరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ నాని, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కమిటీ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన పలువురికి స్వర్ణ సచివాలయం, స్వర్ణ వార్డు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. పలు రెవెన్యూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపించడం తమ బాధ్యత అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## భారతదేశంలో 80శాతం మంది మాంసాహారులే

మరుసటి రోజు ఆదివారం రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా ఆ శాఖాహార విందుపై స్పందించారు. "ఒక విషయం స్పష్టం చేయాలంటే.. 80 శాతం మంది భారతీయులు మాంసాహారులు. భారతీయ మాంసాహార వంటకాలు చాలా రుచిగా ఉంటాయి. అలాగే మా సోదరి చేసే 'చోలే భటూరే' కూడా." అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అలాగే డైనింగ్ టేబుల్‌పై ఉన్న 'చోలే భటూరే' ఫోటోను కూడా పోస్టుతో జత చేశారు.

# అంటువ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు, వర్షాల కారణంగా నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం (Dry Day) (ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించే కార్యక్రమం)ను సమర్థంగా నిర్వహించాలని, ప్రజల భాగస్వామ్యంతో దోమల పెరుగుదల ప్రాంతాలను తొలగించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాల నుంచి వచ్చే వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పరిస్థితి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల సమన్వయంతో పారిశుద్ధ్య, దోమల నియంత్రణ కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. కేసుల రిపోర్టింగ్ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు ఇతర చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. కేసులు కేసులు నమోదు పరిమితికి మించి పెరుగుతున్నప్పుడు వెంటనే అలర్టులు అన్ని స్థాయిలోని వారికి వచ్చేలా వ్యవస్థను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.

**మలేరియాపై ప్రత్యేక దృష్టి :** ఆగస్టు 30 నాటికి రాష్ట్రంలో 7,895 మలేరియా కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 6,172 కేసులు నమోదయ్యాయి. దీంతో ఈ ఏడాది కేసులు 27.9 శాతం పెరిగాయి.అయితే అల్లూరి సీతారామరాజు, పోలవరం, విజయనగరం ప్రాంతాల్లో మలేరియా కేసులు కాస్త పెరిగాయి. ఈ ప్రాంతాల్లో దోమల నివారణ, దోమల పిల్లలను తొలగించడం, జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షలు చేయడం వంటి చర్యలను పెంచుతున్నారు.ఇళ్లలో మందు పిచికారీ చేయడంతో పాటు అవసరమైన చోట దోమతెరలను పంపిణీ చేస్తున్నారు. చేరుకోవడం కష్టంగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక పరికరాల సహాయంతో దోమల పిల్లలను తొలగిస్తున్నారు.అల్లూరి సీతారామరాజు, పోలవరం, పార్వతీపురం మన్యం, ఏలూరు ప్రాంతాల్లో రెండో విడత ఇళ్లలో మందు పిచికారీని పూర్తి చేయనున్నారు. అవసరాన్ని బట్టి ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో అదనపు విడత మందు పిచికారీ కూడా చేపట్టనున్నారు. **అర్హులైన వారికి 5,99,367 దోమతెరల పంపిణీ చర్యలు మొదలయ్యాయి.**

**డెంగ్యూ కేసులు పెరిగాయి :** ఆగస్టు 30 నాటికి రాష్ట్రంలో 1,475 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 1,410 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది కేసులు 4.6 శాతం పెరిగాయి. వైఎస్సార్ కడపలో కేసులు 48 నుంచి 128కు, చిత్తూరులో 73 నుంచి 112కు పెరిగాయి. కర్నూలులో మాత్రం 182 నుంచి 106కు, అనకాపల్లిలో 99 నుంచి 64కు కేసులు తగ్గాయి. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. కేసుల చుట్టుపక్కల ఇళ్లలో మందు పిచికారీ, పొగ మందు కొట్టడం, దోమల పిల్లలను తొలగించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.

**స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక దృష్టి :** ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 941 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేసులు 13 నుంచి 44కు, పార్వతీపురం మన్యం జిల్లాలో 15 నుంచి 47కు పెరిగాయి. అటవీ ప్రాంతాల సమీపంలో జ్వరంతో బాధపడుతున్న వారికి త్వరగా పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స అందేలా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**శ్రీకాకుళంలో తాగునీరు, ఆహారం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ :** శ్రీకాకుళం జిల్లాలో ఆహారం ద్వారా వచ్చే వ్యాధుల కేసులు గత ఏడాది 34 ఉండగా, ఈ ఏడాది 408కు పెరిగాయి. దీంతో తాగునీటి వనరులను పరిశీలించనున్నారు. నీటిని శుభ్రపరిచే చర్యలు చేపట్టనున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీలించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు ఆహారం ద్వారా వచ్చే వ్యాధులకు సంబంధించిన 930 కేసులు నమోదయ్యాయి.

**కర్నూలులో తాగునీటిపై పరిశీలన :** కర్నూలు జిల్లాలో ఈ ఏడాది టైఫాయిడ్ కేసుల కాస్త ఎక్కువగా నమోదయ్యాయి. దీంతో తాగునీటి వనరులను అధికారులు పరిశీలించనున్నారు. అవసరమైన చోట నీటిని శుభ్రపరిచే చర్యలు చేపట్టనున్నారు. పారిశుద్ధ్య పనులను కూడా మరింత బలోపేతం చేయనున్నారు.

**ప్రతి శుక్రవారం** 'Dry Day' డెంగ్యూ, మలేరియా వ్యాప్తికి కారణమయ్యే దోమల నియంత్రణలో భాగంగా ప్రతి శుక్రవారం 'Dry Day' (ఇళ్లలో, ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి నీటిని తొలగించే కార్యక్రమం) నిర్వహించనున్నారు.నీరు నిలిచే పాత్రలు, పనికిరాని వస్తువులు, ఇతర ప్రదేశాలను పరిశీలించి వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలి. ఇలా చేయడం ద్వారా దోమల పిల్లలు పెరిగే అవకాశాన్ని తగ్గించవచ్చు. ప్రతి వారం దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించి దోమల పిల్లలను తొలగించే చర్యలు చేపట్టనున్నారు. అవసరమైన చోట దోమల పిల్లలను నియంత్రించే చర్యలు చేపట్టడంతో పాటు, అనుకూలమైన ప్రాంతాల్లో చేపల ద్వారా కూడా దోమల పిల్లలను నియంత్రించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు భాగస్వాములు కానున్నారు. కార్యక్రమం అమలును యాప్ ద్వారా పర్యవేక్షించనున్నారు.

**ముందుగానే గుర్తించి చర్యలు :** అంటువ్యాధులు ఎక్కడ ఎక్కువగా వ్యాపిస్తున్నాయో ముందుగానే గుర్తించేందుకు ప్రత్యేక సమాచార వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చే వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ఏ ప్రాంతంలోనైనా కేసులు పెరుగుతున్నట్లు గుర్తిస్తే అక్కడ వెంటనే అవసరమైన నివారణ చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దోమల పెరుగుదలకు కారణమయ్యే నీరు నిలిచే ప్రాంతాలు, పూడికపడిన కాలువలు, చెత్త కుప్పలు, బయట దోమలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోనున్నారు.

**శాఖల సమన్వయంతో నివారణ చర్యలు :** మలేరియాను అరికట్టేందుకు మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లలను తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నారు. డెంగ్యూ నివారణకు కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే దోమల నియంత్రణ చర్యలు, ప్రతి శుక్రవారం 'ఐతీఎ ఋఎ' కార్యక్రమం, దోమల పెరుగుదల ప్రాంతాల నిర్మూలన వంటి చర్యలను కొనసాగించనున్నారు.నీరు, ఆహారం ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు తాగునీటిని శుభ్రపరచడం, పారిశుద్ధ్య పనులు చేపట్టడం, ఆహార పదార్థాలను తనిఖీ చేయడం వంటి చర్యలను సమన్వయంతో చేపట్టనున్నారు. గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖల మధ్య సమన్వయంతో దోమల పెరుగుదలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోనున్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా
4
సోమవారం 14 సెప్టెంబరు 2026

# ఇవి ఎండిపోయిన తోటలు కాదు

## కూటమి ప్రభుత్వం కూల్చివేసిన రైతుల భవిష్యత్తు -మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్





శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం. చెన్నంపల్లి గ్రామంలో రైతులు, నాయకులు లతో కలిసి నీళ్లు లేక ఎండిపోయిన పంట చేను లు, పంట తోటలను సందర్శిచ్చారు. నీరు లేక ఎండిపోయిన పంటచేను,పండ్ల తోటలను చూస్తుంటే రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది.ఏళ్ల తరబడి కష్టపడి పెంచుకున్నపండ్ల తోటలునీరు అందక కళ్ల ముందే ఎండిపోతుంటే రైతు పడే బాధను మాటల్లో చెప్పలేం. ఒక్కో మొక్క వెనుక రైతు పెట్టుబడి ఉంది... అప్పు ఉంది... కుటుంబ భవిష్యత్తుపై ఆశ ఉంది. నీళ్లు ఉన్న చోటికి నీళ్లు వెళ్తున్నాయి... మరి మిగతా రైతులు పరిస్థితి ఏమిటి? ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ పరిస్థితిని గుర్తించాలి. కాగితాలపె లెక్కలు కాదుక్షేత్రస్థాయిలో ఎండిపోయిన ఈ తోటలను వచ్చి చూడాలి. హెచ్ ఎల్ సీ. కాలువల దిగువ ప్రాంతాల్లోఉన్న రైతులకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి సమస్యను.కూడా వెంటనే పరిష్కరించాలి. నీరు అందక పంటలుపండ్ల తోటలు నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక నష్టపరిహారం అందించాలి. రైతు తోట ఎండిపోతే అది ఒక్క రైతు నష్టం కాదు ఒక కుటుంబం భవిష్యత్తు ఎండిపోవడం.అందుకే మా డిమాండ్ ఒక్కటే.మన ప్రాంతానికి మన నీళు ఇవ్వాలి.రైతు తోటలను కాపాడాలి. రైతు కుటుంబాలను ఆదుకోవాలి. రైతు నీళ్ల కోసం అడుగుతున్నాడు...ప్రభుత్వం మాత్రం మాటలతోకాలం వెళ్లదీస్తోంది. మాటలు కాదు నీళ్లు కావాలి హామీలు కాదు చర్యలు కావాలి! ఈ ప్రాంత రైతుల గొంతుకగా మేము ప్రభుత్వాన్ని నిలదీస్తాం.మన ప్రాంతానికి మన నీళ్లు వచ్చే వరకు ప్రశ్నిస్తాం.రైతు తోటలు బతికే వరకు పోరాడతాం. రైతు కన్నీళ్లు ఆగే వరకు వెనక్కి తగ్గేదిలేదు! రైతు కొండారెడ్డి మాట్లాడుతూ.. నేను 18 ఎకరాలలో వేరుశనగ పంట వేశాను కానీ బోర్లలో నీళ్లు రాక సకాలంలో పంటకు అందించలేక నేను వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు దాదాపుగా 60 వేల నుంచి 80 వేల వరకు పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడు మా పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. రైతు సరస్వతి మాట్లాడుతూ.. నేను 3.5 ఎకరాలో వేరుశెనగ పంట వేశాను, పిల్లలను చదివించుకోవాలి అని ఎంతో ఆశతో అప్పుచేసి మరి పంట సాగు చేశాను. ఈ మధ్యకాలంలోనే నా భర్త కూడా పంటలలో నష్టం రావడం వలన అప్పుల బాధతో చనిపోయాడు. ఇప్పుడు ఎకరాకు 60000 పెట్టుబడి పెట్టి సాగు చేస్తే తీరా పంట చేతికి వచ్చే టైం లో నీళ్లు లేక పంట పూర్తిగా ఎండిపోయింది. చీని రైతు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... ఆరు ఎకరాలలో చీని తోటను సాగు చేస్తే బోర్లలో నీరు అడుగంటిపోయి కాపు కొచ్చినప్పుడు చెట్లు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు లక్షకు పైగా పెట్టుబడి వచ్చినది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తే కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చేలా లేదు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఎల్లారెడ్డి, సరిబాల ప్రతాప్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, భాస్కర్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, మంజునాథ్, శ్యాంసుందర్ రెడ్డి , మాంజనేయులు, సురేష్ బాబు, లక్ష్మిరెడ్డి నాగరాజు, నలపరెడ్డి, ఆంజనేయులు, సురేష్, రైతులు హనుమంత్ రెడ్డి, కాటమయ్య, కొండారెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగేంద్ర రెడ్డి, సరస్వతి, సుధాకర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మల్లికార్జున, మల్లేష్ కాటమయ్య, రామానాయుడు, ఆంజనేయులు, సుబ్బారెడ్డి, రఘు నందన, నాగేష్, మనోహర్ రెడ్డి, అంజన్ రెడ్డి, పెద్ద వీరయ్య, నల్లపురెడ్డి, నాగరాజు, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ డి టి సంస్థ విద్యార్థులకు క్రీడ పరికరాలు వితరణ

### డీ్ప హెచ్ ఎస్ స్కూల్‌లో 'సిద్ధ హస్త హాకీ క్లబ్' ప్రారంభం

ప్రజా భూమి శింగనమల



బుక్కరాయసముద్రం మండల పరిధి సిద్ధరాం పురం జడ్పీ హెచ్ ఎస్ స్కూల్‌లో 'సిద్ధ హస్త హాకీ క్లబ్' ప్రారంభం ఆర్.డి.టి ఆధ్వర్యంలో సిద్ధరాంపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'సిద్ధ హస్త హాకీ క్లబ్' ను ఘనంగా ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్.డి.టి యాజమాన్యం ఈ క్లబ్‌కు కావలసిన హాకీ స్టిక్స్, బాల్స్, కోన్స్ ఇతర క్రీడా పరికరాలను ఉచితంగా అందజేసింది. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆర్.డి.టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి, సిద్ధరాంపురం హైస్కూల్ పీడీ నాగరాజు, కోచ్ సురేంద్ర, గ్రాస్ రూట్ కోచ్ శంకర్,చౌడేశ్వరి ప్రసాద్, తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## జిల్లాలోని ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

### ప్రజలు పర్యావరణ హిత మట్టి విగ్రహాలను పండుగలో వినియోగించండి

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురము



వినాయక చవితి సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా ఉత్సవాలు జరుపుకోవాలని పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇంచార్జి మంత్రి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏలు, జేసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ మలోల తదితరులు తెలిపారు. వినాయక చవితి ఎంతో పవిత్రమైన పండుగ అని, అన్ని విఘ్నాలను, సంకటాలను హరించి విజయాన్ని అందించే వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరి ఇంటా విఘ్నాలు తొలగి వారు ఆయు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సౌభాగ్యాలతో సిరి సంపదలతో తులతూగాలని సుహృద్భావ వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, పర్యావరణానికి హాని చేసే కృత్రిమ రంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడరాదని, ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేలా మట్టి వినాయకులని ఉపయోగించాలని, సామరస్య, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. నేడు వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు కావడంతో జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్జీలు ఇవ్వడానికి కలెక్టరేట్ కి రావొద్దని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయ భవన పరిశీలన

ప్రజా భూమి నార్పల



మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటుకు నాయకులు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఎల్ఐసీ నారాయణ నివాసాన్ని పార్టీ ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ సాకే శైలజానాథ్, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి, యువజన నాయకుడు సాకే రుత్విక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ్లపల్లి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాగేశ్వరరావు, జెడ్పీటీసీ నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కన్వీనర్లు ఖాదర్‌వలి ఖాన్, మహేష్‌రెడ్డి, ఎల్లారెడ్డి, గువ్వల శ్రీకాంత్, శివశంకర్, బీసీ సెల్ బోనాల హరి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మంత్రి ఆంజినేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు యుగంధర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రామాంజనేయులు, యువజన విభాగం నాయకులు సాయి, సోహెల్, మహేష్, ముఖ్య నాయకులు దుగుమర్రి నారాయణరెడ్డి, రంగారెడ్డి, కాటంరెడ్డి, కాటమయ్య తదితరులు హాజరయ్యారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు త్వరలోనే నూతన కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు డాక్టర్ సాకే శైలజానాథ్ తెలిపారు.

## నాగార్జున కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

### --కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్ పట్టణంలోని కొట్నూరు ఎస్సీ కాలనీకి చెందిన నాగార్జున పెయింటింగ్ పనులకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయన కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ డిమాండ్ చేశారు. నిర్మాణదశలో ఉన్న ఇస్కాన్ ఆలయంలో పెయింటింగ్ పనులు చేస్తుండగావిద్యుత్ తీగలను నిర్లక్ష్యంగా వదిలివేయడం, పనులను త్వరగా పూర్తి చేయాలంటూ ఒత్తిడి చేయడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. కార్మికుల భద్రతా చర్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇస్కాన్ టెంపుల్ మేనేజ్‌మెంట్‌పై కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడంతో పాటు కుటుంబానికి భరోసా కల్పించాలని తెలిపారు. నాగార్జున కుటుంబానికి న్యాయంజరిగేవరకు కేవీపీఎస్ జిల్లా కమిటీ అండగా ఉంటుందని రమణ స్పష్టం చేశారు.

## అనంతపురంలో నూతన మారుతి సుజుకి బాలెనో 4వ జెన్ ప్రారంభించిన: ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం




అనంతపురంలోని జయలక్ష్మి నెక్సా, శనివారం మారుతి సుజుకి షోరూమ్‌లో నూతన మారుతి సుజుకి బాలెనో లాంచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని, నూతన బాలెనోను లాంచ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి నెక్సా మారుతి సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వై. రామ్ వికాస్ కి, జనరల్ మేనేజర్ త్రినాథరావుకి మరియు మొత్తం జయలక్ష్మి నెక్సా బృందానికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మారుతి సుజుకి సిబ్బంది మరియు ఏబిఆల్ఫాబెట్ స్కూల్ కరస్పాండెంట్ బెస్త జస్వంత్, వెంకటేశ్వర్ రెడ్డి, బంధువుకు రాజా, సత్య రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం లేక వేరుశనగ పంట అగ్నికి ఆహుతి అయినట్టుగా దర్శనం

### రైతుల కంట కన్నీరు నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండలం ను కరువు మండలం గా ప్రకటించాలని.రైతులందరిని ఆదుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ తరిమెల గ్రామంలో మునిరెడ్డి రైతు 5 ఎకరాల పొలం లో వేసి వేరుశనగ పంట దాదాపుగా రెండున్నర లక్ష దాకా పంట వేసి నష్టపోవడం జరిగింది ఆనందరావుపేట గ్రామంలో బుడ్డేపల్లి వెంకటేష్ దాదాపుగా మూడు ఎకరాల పొలం ఓటిన్నర లక్ష దాకా వేరుశనగ పంట పంటలు పెట్టిఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం. ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని. ఆకాశం వైపు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసినా చుక్క వర్షం కురవ కపోవడంతో, ఆశలన్నీ ఆవిరిపోయాయి ఆనందరావుపేట గ్రామంలో రైతులు.తీవ్ర ఆవేదనకు గురయ్యారు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఐదు,రెండు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంట వర్షాభావం వల్ల పూర్తిగా ఎండిపోవడంతో, చేసేదేమీ లేక ఆ పంటను వదిలేశాడు.కన్నీళ్లు తెప్పిస్తున్న రైతు లు ఆవేదన పంట చేతికొస్తే అప్పులు తీరుతాయని, కుటుంబం గడుస్తుందని ఆశపడ్డాను. ఎంతో శ్రమ కోర్చి, అప్పులు తెచ్చి ఐదు,రెండు ఎకరాల్లో వేరుశనగ పంట వేశారు . కానీ వర్షాలు పడకపోవడంతో కళ్ల ముందే పంట ఎండిపోయి అగ్నికి ఆహుతైనట్లు మాడిపోయింది. విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కింద పెట్టిన పెట్టుబడి అంతా మట్టిపాలైంది. పంట దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో, చివరికి నా కష్టాన్ని నా కళ్లతోనే గొర్రెలకు మేతగా మేపుకోవాల్సి వస్తోంది అంటూ తరిమెల ఆనందరావు పేట గ్రామానికి చెందిన ఆ రైతుల తన కష్టాన్ని వెళ్లబోసుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి ప్రకృతి వైపరీత్యం వల్ల తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి ఆదుకోవాలని సదరు రైతు వేడుకుంటున్నారు.

## కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోతున్న రైతులు

### మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజానాథ్.

### జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించింది.. రైతులకు నష్ట పరిహారం అందించింది.

### పంట బీమా చెల్లించినా కూటమి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వలేదు.

### ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాభూమి, పుట్లూరు.



నీటి కొరతతో చేతికి వచ్చిన చీని, వేరుశెనగ పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ విమర్శించారు. పుట్లూరు మండలం పరిధిలోని కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి గ్రామంలో నీరు లేక ఎండిపోయిన చీని, వేరుశెనగ పంటలను మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, శింగణమల నియోజకవర్గ యువ నాయకుడు డా. సాకే రుత్విక్, మండల అధ్యక్షుడు పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి, రైతులతో కలసి ఆయన పరిశీలించారు. నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటకు సాగునీరు అందకపోవడంతో కళ్లముందే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వర్షాలు లేక చెరువుల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూమూడు సంవత్సరాలుగాఅప్పులు చేసి చీని, వేరుశెనగ పంటలను సాగు చేస్తున్నామని తెలిపారు. వర్షాలు లేకపోవడంతో పాటు కాలువలకు నీరు అందకపోవడంతో చేతికి అందివచ్చిన పంట పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట బీమా చెల్లించినప్పటికీ ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం నుంచి ఎలాంటి పంట నష్టపరిహారం అందలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విధి నాటకము ద్వారా హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై అవగాహన



ప్రజా భూమి శింగనమల

మండల కేంద్రం లో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో తరిమెల రాజు కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగముగా వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017 గూర్చి ప్రజలకు తరిమెల రాజు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో.లింక్ వర్క్ విజయభాస్కర్ కళాకారులు తరిమెల రాజు ,వెంకటేష్ ,పుష్ప ,తిప్పేస్వామి ,దివాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వర్షాల కోసం పెద్దమ్మ తల్లికి జలాభిషేకం



ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండల కేంద్రంలో వెలసినటువంటి పెద్దమ్మ తల్లికి ఆదివారం గ్రామస్తులంతా కలిసి వర్షాలు కోసం జలాభిషేకం నిర్వహించారు. వర్షాలు లేక బోర్లు అడుగంటి పోవడంతో నీళ్లు లేక రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా వర్షాలు వర్షాలు సరిగా కురవకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లన్నీ ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు ఎలినినో ప్రభావంతో ఎండలు ఎక్కువ అవడంతో అరకొర వస్తున్న నీరు ఈ ఎండలకు సరిపోకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. పంటలను కాపాడడం కోసం దాదాపు 1500 అడుగులు బోర్లు వేస్తున్నప్పటికీ



నీరు పడకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలను కాపాడడం కోసం మరి కొంతమంది రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకొని పంటను రక్షించడానికి నాన్న తిప్పలు పడుతున్నారు. ఒక ట్యాంకు నీరు ఎనిమిది వందల రూపాయలు వెచ్చించినప్పటికీ కేవలం నాలుగైదు చెట్లకు మాత్రమే నీరు సరిపోతున్నాయని ఇలా ఎన్ని రోజులు టాంకర్ల ద్వారా నీటిని తోలాల్సి వస్తుందో అర్థం అవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి చెరువులకు నీటిని వదిలేయ్ రైతులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గ్రామస్తులంతా కలిసి ఆదివారం మండల కేంద్రంలో వెలసిన పెద్దమ్మ తల్లికి జలాభిషేకం చేయడంతో వర్షాలు కురుస్తాయన్న భావనతో గ్రామస్తులంతా కలిసి పెద్దమ్మ తల్లినీ ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించి గ్రామస్తులంతా కలిసి బిందెలతో నీటిని తీసుకుని వచ్చి జలాభిషేకం నిర్వహించడం జరిగినది. బీసీ నారాయణరెడ్డి, కేతిరెడ్డి సురేష్ రెడ్డి, చదువుల రామానుశీజుల రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంచడం జరిగినది.

## గణేష్ ఉత్సవ కమిటీ జెండాలు, కరపత్రాలు విడుదల



ప్రజాభూమి, హిందూపురం టౌన్ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గణేష్ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ఐక్యమత్యంతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ధర్మాన్ని కాపాడుకుంటూ, సాంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ప్రతి గణేష్ మండపం నిర్వాహకులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. అన్ని మండపాల నిర్వాహకులను సంఘటితం చేసి, గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## తుది పోలింగ్ స్టేషన్ల జాబితా విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున విడుదల చేశారు. అనంతరం జాబితాను ప్రజల పరిశీలనార్థం మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను రూపొందించి విడుదల చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల వివరాలను ముందుగానే తెలుసుకునేలా జాబితాను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను ప్రజలు పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీపీఓ అబ్దుల్ సత్తార్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య



సోమవారం 14 సెప్టెంబరు 2026

# ఘనంగా టిడిపి యువ నాయకుడు శివకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- అభిమానుల ప్రేమాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్న శివకృష్ణారెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె

టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ, గాండ్ల వీధితో పాటు ఆయన స్వగృహంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అభిమానులు శివకృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో శివకృష్ణారెడ్డి ఇంటి వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ అభిమానుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమాభిమానాలను ఎన్నటికీ మరువలేనని తెలిపారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ సింగారెడ్డి శివకృష్ణారెడ్డి యువతకు ఆదర్శంగా నిలుస్తూ టిడిపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి యువతను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సర్పంచుల సంఘం తాలూకా మాజీ అధ్యక్షుడు బొగ్గుల భాస్కర్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, బండి శ్రీకాంత్ రెడ్డి, సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, సింగారెడ్డి జయశంకర్ రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, నంభూరి సుదర్శన్, మాధవ రెడ్డి, కంతూరి వెంకటేష్, కుమార్, ఆకుల సురేష్, గొందిపల్లె గణేష్, గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొని శివకృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్సీ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా రాజకీయ విమర్శలు సరికాదు

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ వైసీపీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్



ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి నుంచి డీఎస్సీ ప్రశ్నాపత్రాల తయారీలో, మెరిట్ జాబితా, వెరిఫికేషన్ ప్రక్రియల్లో అవకతవకలు జరిగాయని డీఎస్సీ స్కాంపై ప్రశ్నిస్తుంటే వాటికి సమాధానం చెప్పడం లేదని వైసీపీ బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్ మండిపడ్డారు. జీవో నెంబర్ 4, 47 తీసుకువచ్చి ప్రభుత్వాధినేతలకు ఇష్టమైన వాళ్లకు ఉద్యోగాలు ఇప్పించి, అనంతరం జీవో నెంబర్ 23, 25, 56 ద్వారా నిబంధనలు మార్చారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. స్పోర్ట్స్ కోటా ప్రక్రియలో డబ్బుల వ్యవహారంపై ఆడియో, వీడియోల్లో వచ్చిన సంభాషణలకు, జరగని పోటీలకు పాల్గొన్నట్టు సర్టిఫికెట్లు ఇచ్చారనే ప్రశ్నకు సమాధానం లేదన్నారు. కడప జిల్లాలో వికలాంగుల కోటాలో సుభాషిని అనే డీఎస్సీ అభ్యర్థికి వినికిడి లోపం సర్టిఫికెట్ గుంటూరు జిల్లాలో ఎలా ఇచ్చారు, ఆ సర్టిఫికెట్ కడప జిల్లాలో ఎలా చెల్లింది, ఎలా ఉద్యోగం ఇచ్చారో చెప్పాలన్నారు. పెన్షన్ విషయంలో ఇతర జిల్లాల సర్టిఫికెట్లు చెల్లనప్పుడు వినికిడి లోపం సర్టిఫికెట్ ఎలా చెల్లిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. క్రీడా ఉద్యోగాలలో 372 మందిని నియమిస్తే ఒక్క జూడో కేటగిరీలోనే 39 మందికి పరీక్షలు లేకుండానే పోస్టింగ్ ఇచ్చారనే ప్రశ్నకు సమాధానం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అధ్యక్షుడిగా ఉన్న సాఫ్ట్ బాల్ పేరిట 38 మందికి ఉద్యోగాలు ఇచ్చారని, అందులో 21 మందికి సర్టిఫికెట్లు ఆయనే ఇచ్చారని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సాక్ష్యాలతో అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కూటమి నేతలు జగన్ కుటుంబ నేపథ్యాన్ని, రాజకీయ జీవితాన్ని గురించి మాట్లాడుతూ విమర్శలు చేయడం సరికాదని కోట్లూరు సుదర్శన్ పేర్కొన్నారు.

# గండ్లూరు ఘర్షణ కేసుల్లో నిబంధనల మేరకే చర్యలు

**- ఎస్టీ కమిషన్ ఆరోపణలపై పోలీసుల వివరణ**



ప్రజాభూమి,పులివెందుల

గండ్లూరు ఘర్షణ కేసుల్లో నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నట్లు పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జతోతు హుస్సేన్ ఎదుట పులివెందుల డీఎస్పీ బి. మురళి ఈ నెల 7న హాజరై కొండాపురం మండలం గండ్లూరు గ్రామానికి సంబంధించిన కేసులపై పూర్తి వివరాలు, దర్యాప్తులో వెల్లడైన అంశాలను వివరించారు గండ్లూరు గ్రామంలోని శివాలయం వద్ద ఈ ఏడాది జనవరి 14న కోడి పందేల విషయమై రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని, కేసుల దర్యాప్తులో వీడియో ఆధారాలను పరిశీలించి, ఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ముగ్గురిని నిందితుల జాబితా నుంచి తొలగించినట్లు తెలిపారు. దర్యాప్తులో ఎస్సీ, ఎస్టీ సెక్షన్లను కూడా తొలగించినట్లు వెల్లడించారు. మిగిలిన నిందితులకు బీఎన్ఎస్ఎస్ 35(3) కింద నోటీసులు జారీ చేసి, మే 28న జమ్మలమడుగు జేఎఫ్సీఎం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన గాయాల ధ్రువీకరణ ఆధారంగా ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వారిలో దేర జ్యోతి భర్త దేర శేఖర్ ను ఏప్రిల్ 28న అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తుండగా, జమ్మలమడుగు కోర్టు ప్రాంగణంలో పోలీసు వాహనాన్ని అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. ఈ ఘటనపై దేర జ్యోతితో పాటు మరో నలుగురిపై జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. దేర జ్యోతిపై గతంలోనూ పలు పోలీసు కేసులు నమోదై ఉన్నాయని, ఆమెపై ఉన్న కేసుల వివరాలను కూడా కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆమె గండ్లూరు ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ గా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు, వీడియోలో వ్యక్తమైన ఆరోపణలు పోలీసుల వద్ద ఉన్న దర్యాప్తు రికార్డులు, కేసు వివరాలకు అనుగుణంగా లేవని పోలీసులు పేర్కొన్నారు. బాధితుల వైద్య ధ్రువీకరణలు, పోలీసు సిబ్బంది వేతనాలపై వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. జమ్మలమడుగు జేఎఫ్సీఎం కోర్టులో విచారణలో ఉన్నందున, వాటిపై బహిరంగ వ్యాఖ్యలు చేయడం సబ్ జ్యుడిస్ అంశంగా పరిగణించాల్సి ఉంటుందని తెలిపారు. కేసులకు సంబంధించిన పూర్తి వాస్తవాలు, దర్యాప్తులో వెల్లడైన అంశాలు, సంబంధిత రికార్డులను జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్టీ కమిషన్ ముందు హాజరైనానని, జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జతోతు హుసేన్ నాయక్ కేసులకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, పోలీసుల వాదనను సమగ్రంగా పరిశీలించకుండానే కడప జిల్లా పోలీసులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని గుర్తించామన్నారు. ఆ వీడియోలో వ్యక్తం చేసిన ఆరోపణలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా లేవన్నారు. జతోతు హుసేన్ నాయక్ తన వ్యాఖ్యలలో సోడి, తొండి వంటి పదజాలాన్ని వాడటం, బాధితులు వైద్యుని నుండి సర్టిఫికెట్లు పొందారా, ఆ వైద్యుడు వారికి సంబంధించినవారేనా అని ప్రశ్నించే విధంగా అవమానకర రీతిలో మాట్లాడటం అత్యంత దురదృష్టకరమన్నారు.

**క్షమించండి అన్నా!**

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జతోతు హుసేన్ నాయక్ తనకు క్షమాపణలు చెప్పాడని డీఎస్పీ మురళి నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని తనకు ఫోన్ ద్వారా క్షమాపణలు చెప్పినట్లు తెలిపారు. జాతిని కాపాడుతున్న పెద్దలు తమకు క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదని హుసేన్ నాయక్ కు చెప్పినట్లు డీఎస్పీ తెలిపారు.

# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**- ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**- జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సహాయక బృందం సభ్యుడు దాసరి రవిశంకర్**



ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సహాయక బృందం సభ్యుడు దాసరి రవిశంకర్ వేంపల్లె పట్టణ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం వెనుక శాస్త్రీయత, ఆరోగ్య రహస్యం దాగి ఉందన్నారు. పుట్టమట్టితో తయారు చేసిన విగ్రహాలను 21 రకాల పత్రాలతో పూజించి బావులు, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల పత్రాల్లోని ఔషధ గుణాలు నీటిలో కలిసి ఆరోగ్యానికి మేలు చేస్తాయని పూర్వీకులు ఆచరించారని తెలిపారు. పురాణాల ప్రకారం పార్వతీదేవి పసుపుతో వినాయకుడి రూపాన్ని తయారు చేసిందని, మట్టి విగ్రహానికి చేసే అభిషేకాలు, పూజలు ఫలప్రదమని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల చెరువులు, నదులు కలుషితమై జలచరాలకు హాని కలుగుతోందన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కాలుష్య రహితంగా పండుగను జరుపుకోవాలని కోరారు. 'మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం' అనే నినాదాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబుల రెడ్డి, లక్ష్మీదేవి, నారాయణ, కృష్ణ, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి యువనేత శివకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**- కంతూరి వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు**



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి తనయుడు, టిడిపి యువనేత శివకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక పట్టణంలోని గాండ్ల వీధిలో మాజీ వార్డు సభ్యుడు కంతూరి వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కంతూరి వెంకటేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి యువనేత సింగారెడ్డి శివకృష్ణారెడ్డి కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన సారథ్యంలో యువతను బలోపేతం చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. తన నాయకత్వ లక్షణాలతో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి జయకృష్ణారెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, నంభూరి సుదర్శన్, మాధవ్, కుమార్, బాబు, ప్రసాద్, బాబు, గంగాధర్, అశోక్, సతీష్, డీలర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చవితి పూట.. ధరల మంట - పేద, మధ్యతరగతి ఇళ్లలో కానరాని ఘుమఘుమలు




ప్రజాభూమి, పులివెందుల

వినాయక చవితి పండుగ వేళ మార్కెట్లో నిత్యావసరాల ధరలు మండి పోతున్నాయి. బియ్యం, పప్పులు, బెల్లం, నూనెల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కూరగాయలు, పూజా సామగ్రి ధరలు సైతం విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో పండుగ బడ్జెట్ రెట్టింపు అయి ఒక్కో కుటుంబంపై రూ.2 వేల వరకు అదనపు భారం పడుతోంది. ధరల నియంత్రణపై చంద్రబాబు సర్కారు ఏమాత్రందృష్టి పెట్టడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్ ను ఆసరాగా చేసుకుని వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే బియ్యం కిలో రూ.10 నుంచి రూ.15 వరకు, కందిపప్పు, పెసరపప్పుధరలు కిలో రూ.20 వరకు పెరిగాయి. వంట నూనెల ధరలు లీటరుకు రూ.30 వరకు పెరగడంతో సామాన్యులకు చుక్కలు కనిపిస్తున్నాయి. బెల్లం,పంచదార ధరలు కూడా భారీగా పెరిగాయి. పండుగకు అవసరమైన కూరగాయల ధరలు రెట్టింపయ్యాయి. పూజాసామగ్రి అయినఅరటి ఆకులు,పూలు, పండ్లు, కొబ్బరి కాయలు ధరలు సామాన్య లకు అందుబాటులో లేకుండా పోయాయి. 21 రకాల పత్రి కోసం ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోంది. ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో పండుగ ఘుమ ఘుమలు కానరావడం లేదు. గతంలో రూ.2 వేలతో జరిగే పండుగ ఇప్పుడు రూ.4 వేలు దాటుతోందని గృహిణులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గంగమ్మ అమ్మవారికి 101 బిందెల జలాభిషేకం

**- సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని పూజలు**

**- అమ్మ వారిని దర్శించుకున్న జనసేన నేత అతికారి క్రిష్ణ**

ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల కేంద్రంలోని ఎగువపేటలో కొలువుదీరిన గ్రామదేవత గంగమ్మ అమ్మవారికి ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి మూలవిరాట్‌కు 101 బిందెల జలాభిషేకం నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ అమ్మవారి కృపతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పంటల దిగుబడి పెరగాలని, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ దంపతులతో పాటు గ్రామ మహిళలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.



# మట్టి గణపతిని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- ముఖ్య అతిథుల చేతుల మీదుగా 200 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**



ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె పట్టణ ప్రజలందరూ పర్యావరణహితంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని వాసవి గ్లోబల్ స్పిరిచువల్ కౌన్సిల్ రాయలసీమ జోనల్ కో-ఆర్డినేటర్ దొంతు సుమన్ పిలుపునిచ్చారు. దొంతు సుమన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చేపూరి శారద, సీఐ నరసింహులు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్‌కుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డా. హరీష్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదబల్లి సుష్మ వారి చేతుల మీదుగా 200 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొంతు సుమన్ మాట్లాడుతూ.. మట్టి వినాయక ప్రతిమలనే వినియోగిద్దాం.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నివారిద్దాం" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయనిక రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను వినియోగించాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దామని అన్నారు. మట్టి వినాయక ప్రతిమలు నీటిలో సులభంగా కలిసిపోవడంతో పాటు జల వనరుల కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, చరణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి..!!

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**



ప్రజాభూమి ప్రతినిధి,కడప: శ్రీ గణనాథుని ఆశీస్సులతో జిల్లా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, సంప్రదాయం, ఆత్మీయతలతో వినాయక చవితి వేడుకలను ఆనందంగా నిర్వహించుకోవాలని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పొరుగువారితో కలిసి సోదరభావంతో పండుగ జరుపుకోవాలని కోరారు. పండుగ వేళ ప్రజల భద్రత, ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, శబ్ద కాలుష్యానికి దూరంగా ఉంటూ చిన్నారులు, వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో ఉన్నవారి పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ సహజ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోరారు. నీటి వనరులు కలుషితం కాకుండా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని, పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలను నివారించాలని సూచించారు. మన భక్తి ప్రకృతికి భారం కాకుండా, భవిష్యత్ తరాలకు మేలు చేసేలా ఉత్సవాలను నిర్వహించడమే నిజమైన పండుగ స్ఫూర్తి అన్నారు. గణనాథుని కృపతో జిల్లాలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కుటుంబాల్లో సిరిసంపదలు, ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందం నెలకొనాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన సహకారంతో వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# అన్నదానానికి శాశ్వత విరాళం అందించిన పుత్తా రామచంద్రయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామం రోడ్డు నంబర్ 11లోని త్రికోటేశ్వర శివాలయంలో బిట్టా సుబ్బారాయుడు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య శాశ్వత అన్నదాన నిధి కోసం ఏటా రూ.5,000 చొప్పున విరాళం అందించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని, ప్రతి సోమవారం అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గురుస్వామి బిట్టా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, ప్రతి ఏటా రూ.5,000 శాశ్వత చందాగా అందించేందుకు ముందుకొచ్చిన పుత్తా రామచంద్రయ్య, ఆయన కుటుంబ సభ్యులకు పరమశివుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నూకల జనార్దన్, ఆడిటర్ శివానంద తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



ప్రజాభూమి, సిద్ధవటం: వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండల ఎస్సై హారిక ప్రజలకు సూచించారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పండుగ వేడుకలు, ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై హారికను టీడీపీ నేతలు, గ్రామ ప్రజలు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు భారీగా ముస్తాబైన దర్గా రోడ్డు వినాయకుడి మండపం

- రజతోత్సవం సందర్భంగా వినాయక ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు.
- ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు.
- భారీ సినిమా సెట్టింగుతో వినాయక మండపం.
- భక్తిశ్రద్ధలతో ఉత్సాహభరితంగా వినాయక చవితి ఉత్సవాలు.



ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట.

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించేందుకు నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో భారీ సినిమా సెట్టింగ్ తో వినాయక మండపం ముస్తాబు చేశారు.గత పాతికేళ్లుగా నాయుడుపేట దర్గా రోడ్ లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు ఈ ఏడాది సైతం సినిమా సెట్టింగ్ తరహా లో వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు. మండపంలో కనువిందు చేసే 25 అడుగుల మహాకాళ్ భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేసేందుకు సిద్ధం చేశారు.ఇప్పటికే పలువురు నాయకులు దర్గా రోడ్ లోని వినాయక మండప ఏర్పాట్లను పరిశీలించారు.ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు టిడిపి నేత,ఎస్.జె జెవెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన సినీ కార్మికులు అన్ని హంగులతో వినాయక మండపాన్ని తీర్చిదిద్దారు.హైదరాబాద్ నుండి తెప్పించిన మహాకాళ్ వినాయక విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు పోట్లపూడి రాజేష్ స్వర్ణ కెరటాలు ప్రతినిధితో మాట్లాడారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తోపాటు నాయుడుపేట డీఎస్పి చెంచు బాబు, సీఐ వెంకటేశ్వర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉత్సవ నిర్వహణకు సహకరించిన దర్గా రోడ్డు వ్యాపారస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలకు దర్శన సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

## విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని ఆకాంక్ష

**వర్యావరణ పరిరక్షణకు.. మట్టి వినాయక విగ్రహాలను పూజించుకుందాం..**
**వినాయక చవితి పూజలను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకుందాం.**
**-ఎస్సై భక్తవత్సలం**



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలో సోమవారం( నేడు )జరుపుకోనున్న వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎస్సై భక్తవత్సలం మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బంది కుటుంబాలకు, ప్రజలందరికీ ముందస్తు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విఘ్నేశ్వరుడి కృపతో ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలు తొలగిపోయి, విజయాలు, సంతోషాలు, సమృద్ధి చేకూరాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు " ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో వినాయక చవితి మత సామరస్యానికి, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజలు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, పోలీసుల సూచనలు మరియు నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు ఎటువంటి శాంతిభద్రతలకు, మతపరమైన సంఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినా, లేదా జరిగే అవకాశం ఉన్నా వెంటనే 9440796731 ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## చంద్రగిరి టౌన్‌లో ప్రత్యేక గంజాయి పరీక్షలు

**- మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణాపై నిరంతర నిఘా.**
**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన, మార్గనిర్దేశం**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్.,లిఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రగిరి టౌన్‌లో ప్రత్యేక గంజాయి పరీక్షలు నిర్వహించారు.చంద్రగిరి డీఎస్పీ ఆధ్వర్యంలో సీఐ సురేష్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సుమారు 176 మందికి గంజాయి పరీక్షలు చేపట్టారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంతో పాటు, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వల్ల కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక మరియు భవిష్యత్ నష్టాలపై అవగాహన కల్పించారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు వంటి సానుకూల మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా, నిల్వ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు లేదా డయల్-112 కు సమాచారం అందించాలని కోరారు. యువత భవిష్యత్తును కాపాడటం, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడం పోలీస్ శాఖతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పేర్కొన్నారు. ప్రజలు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసి మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆది వారం ఆలయ ధర్మకర్త, రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆలయ అధికారులు, అర్చక స్వాములు, గ్రామ పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆలయ పరిసరాల పరిశుభ్రత, భక్తుల రాకపోకలు, తాగు నీరు, విద్యుత్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామ పెద్దలకు సూచించారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఇప్పటి వరకు పూర్తయిన ఏర్పాట్లును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఆలయ అధికారులు, అర్చక స్వాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పెన్షన్ల దరఖాస్తు గడువు పెంచాలి

**బీజేవైఎం నాయకులు గిద్దలూరు మనోజ్ కుమార్**



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

భారతీయ జనతా యువమోర్చా నాయకుడు గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ పెన్షన్దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పెన్షన్ల ప్రక్రియకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గడువును మరికొంత కాలం పొడిగించాలని గిద్దలూరు మనోజ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ పెన్షన్ల ప్రక్రియకు తక్కువ వ్యవధి మాత్రమే ఇవ్వడంతో అర్హులైన అనేక మంది లబ్ధిదారులు సకాలంలో ప్రక్రియను పూర్తి చేసుకోలేకపోతున్నారని తెలిపారు. దీనికి తోడు వరుస సెలవులు రావడంతో సచివాల యాల ద్వారా అందాల్సిన సేవలకు అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. మరోవైపు సర్వర్లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యల కారణంగా ప్రతి సచివాలయం వద్ద వందలాది మంది దరఖాస్తుదారులు గంటల తరబడి బారులు తీరాల్సి వస్తోందని తెలిపారు. సర్వర్ సమస్య పరిష్కారం కాకపోవడంతో పలుమార్లు వెళ్లినా తమ ప్రక్రియ సచివాలయాలకు పూర్తికాకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తక్కువ గడువు, వరుస సెలవులు, సర్వర్ సాంకేతిక సమస్యలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. దరఖాస్తుదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత గడువును మరికొంత కాలం పొడిగించాలని, సర్వర్ సమస్యలను తక్షణమే పరిష్కరించి సచివాలయాల్లో రద్దీని తగ్గించే చర్యలు చేపట్టాలని మనోజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్క పెన్షన్దారుడూ గడువు ముగిసిందనే కారణంతో ప్రయోజనం కోల్పోకుండా ప్రభుత్వం ప్రత్యేక అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న సందర్భంగా భద్రత ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

15,16 తేదీలలో గౌ. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడానికి జిల్లాకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు, బందోబస్తు విషయంలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, మునిసిపల్ కమీషనర్ ఎమ్. జయకృష్ణ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు ముందస్తు భద్రత ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, నగర పాలక కమీషనర్ ఎమ్. జయకృష్ణ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్న నేపథ్యంలో ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలకు తావివ్వరాదని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రదేశాల్లో కూడా విధులు కేటాయించిన అధికారులు అందరూ కూడా సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాట్లు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. సేఫ్టీ రూమ్ అధునాతన లైఫ్ సపోర్ట్ ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, హెలిపాడ్ నందు భద్రత ఏర్పాట్లు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పి ఎల్ సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, అడిషనల్ ఎస్ పి లు రవిమనోహర్ అచ్చారి,శ్రీనివాస రావు, శ్రీనివాసులు, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్, జిల్లా రవాణా అధికారి మురళి మోహన్, ఎయిర్పోర్ట్ అధికారి భూమినాధన్, జిల్లా అధికారులు, డి ఎస్ పి లు, సిఐ లు ఎస్సైలు మరియు భద్రత, విభాగాల అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరలా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని కూటమి పాలన పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి నూతనంగా నియోజకవర్గ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని గూడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా నరసయ్యను ఎంపిక చేసామని తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాల గురవం బాబు వెల్లడించారు . గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు పలువురు నాయకులు నూతనంగా నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికైన భీమవరం నరసయ్యను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు మంచి నాయకులను నియోజకవర్గ ఇన్చార్జిలుగా ఎంపిక చేసామని గూడూరు నియోజకవర్గ ఇన్చార్జిగా నరసయ్యను నియమించడం జరిగిందని తెలిపారు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కష్టపడి పనిచేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీలో జరిగిన అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిపై ప్రతిపక్షపార్టీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని చాలెంజ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తారని పేర్కొన్నారు నియోజకవర్గ ఇన్చార్జ్ నరసయ్య మాట్లాడుతూ నాపై ఎంత నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఎంపిక చేశారని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తామని రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వెంకట నరసింహులు, రమేష్, పర్వతాల శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్ ,గోపి ,దేవదానం ,గౌస్ ,ఇబ్రహీం ,తదితరులు పాల్గొన్నారు .

## మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాస్పరో స్కూల్ అధినేతలు దశరథరామిరెడ్డి శంకర్ రెడ్డి గార్ల సౌజన్యంతో మహిళకు కుట్టుమిషన్ పంపిణీ .నెల్లూరు జిల్లా, గూడూరు ప్రగతి సేవా సంస్థలి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలి నందు ప్రాస్పరో స్కూల్ కరస్పాండెంట్ శ్రీ బుస్సారెడ్డి దశరథ రామ రెడ్డి సంపూర్ణ సహకారంతో మంగళపూరు గ్రామానికి చెందిన కండే మమత అనే నిరుపేద మహిళకు కుట్టుమిషన్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారంతో అన్ని వర్గాల పేదలకు ప్రగతి సేవా సంస్థ తన సేవలను అందిస్తుందని ఒక కుటుంబంలోని మహిళకు ఆర్థికంగా నిలబడడానికి సహకారం అందిస్తే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని అందుకే ఈ కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రగతి సేవా సంస్థ చేపట్టిందని ఇది తమ సంస్థ ద్వారా ఇస్తున్న 112వ కుట్టుమిషన్ అని ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరిస్తున్న ప్రాస్పరో స్కూల్ అధినేతలు దశరథరామిరెడ్డి గారికి శంకర్ రెడ్డి గారికి తమ సంస్థ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. దాతలుగా వ్యవహరిస్తున్న దశరథరామిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ నాయకత్వంలో అంకిత భావం కలిగిన కుటుంబ సభ్యుల కలయికతో ఎన్నో కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా చేస్తున్నారని,ప్రతి ఒక్క కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా మనస్ఫూర్తిగా చేయడంలో కడివేటి చంద్రశేఖర్ గారు సిద్ధహస్తులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ స్వీకర్త మంగళపూరు గ్రామానికి చెందిన మమత ,ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేసిన పేపల్ల అమరయ్య నాయుడు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

హిందువులందరూ ఏ పూజ చేయాలన్నా మొట్టమొదట వినాయక స్వామి గుర్తుకొస్తారు ,అలాంటి వినాయకుని పవిత్రమైన పర్వదినమైనటువంటి, వినాయక చవితి పండుగ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, వాడవాడలా గ్రామ గ్రామాన, ప్రతి వీధిలో, భక్తులు ఏర్పాటు చేసుకునే వినాయక మండపాలకు, కరెంటు ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పిన, యువ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి ,గూడూరు పట్టణం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలియజేసిన ,గూడూరు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం, ధర్మకర్త మండలి సభ్యులు, పేపల్ల,అమరయ్య నాయుడు , మాట్లాడుతో గూడూరు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని ,వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులందరూ అధికారులు కు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటో, గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి గూడూరు పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలందరికి,వినాయక చవితి పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామని తెలియజేశారులి

## గూడూరు పట్టణంలో పండుగ వాతావరణం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

వినాయక చవితి పండుగ సందర్భంగా గూడూరు పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది వినాయక విగ్రహాలు పూజా సామాగ్రి తాత్కాలికంగా దుకాణాలను పలు ప్రధాన కుడళ్ళ వద్ద ఏర్పాటు చేశారు పలు ప్రాంతాల్లో వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటుకు ఏర్పాట్లు పూర్తి చేశారు విగ్రహాల తయారీ కేంద్రం నుండి తమ ప్రాంతాలకు గణనాధుల విగ్రహాలను యువకులు జై బోలో గణేష్ మహరాజ్ అంటూ ఉత్సాహంగా తీసుకువెళ్లారు.

## శ్రీ ఈమేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి కుటుంబ సభ్యులు



ప్రజాభూమి ప్రతినిధి,
రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ నినాల జైసూర్య ఆయన కుటుంబ సభ్యులు స్వామివారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన జరిపించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఉన్నారు. అభిషేకం కుంకుమార్చన అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసారు.వీరి వెంట రామచంద్రపురం జడ్జిలు 13వ జిల్లా జడ్జ్ బి వి ఎల్ కుమారి , సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శారద, రాజమండ్రి ప్రోటోకాల్ జడ్జ్ టీవీ రాఘవేంద్రరావు, ద్రాక్షారమ ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

చిల్లకూరు మండలం :- 3.55 కోట్ల రూపాయలతో బల్లవోలు గ్రామం నందు నూతనంగ ఏర్పాటు చేస్తున్న 33/11 ఖ౦ సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ తానంకి నానాజీ తో కలసి పాల్గొన్న... డాక్టర్ పాశం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ వలన చుట్టూ ప్రక్కల దాదాపుగా 10 గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని అన్నారు.ఈ గ్రామంలో ఏమైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం చంద్రబాబు నాయుడు హయాంలో మాత్రమే.. ఇక్కడ వేసున్న ప్రతి సీసీ రోడ్లు టిడిపి హయాంలో వేసినవే... అన్నారు. ఈ రోజు సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తుంది కూడా కూటమి ప్రభుత్వం కావున మీరు కూడా గమనించాలి ఏ ప్రభుత్వం మన గ్రామాలను అభివృద్ధి చేస్తుంది అని... ఆలా కాకుండా ఎవరో చెప్పారని వెళ్లి వాళ్ళకే ఓట్లు వేసే పద్ధతి మానుకోవాలని అన్నారు. ఏ ప్రభుత్వం వలన మన గ్రామాలు అభివృద్ధి జరుగుతుందో వారిని మనం గెలిపించుకోవాలని అన్నారు.



# కళలకు పుట్టినిల్లు భారతదేశం.. నాట్య సంప్రదాయ పరిరక్షణలో శివ నాట్య కళానిలయం విశిష్ట సేవలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
తిరుచానూరు యోగిమల్లవరం పరాశరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా గజపూజ మహోత్సవం. తిరుచానూరు యోగిమల్లవరం శ్రీ పరాశరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శివ నాట్య కళానిలయం ఆధ్వర్యంలో గజపూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన సాంస్కృతిక వారసత్వ సంపదలో శాస్త్రీయ నృత్యకళలకు ప్రత్యేక స్థానం ఉందని, ఆ కళా పరంపరను భావితరాలకు అందించడంలో శివ నాట్య కళానిలయం చేస్తున్న కృషి అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు కొనియాడారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే భరతనాట్యం కళను చిన్నారులకు అందించడంతో పాటు, వారిలో కళాత్మక ప్రతిభను వెలికితీస్తూ, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని



పెంపొందించే దిశగా శివ నాట్య కళానిలయం గత కొన్ని దశాబ్దాలుగా విశేషంగా కృషి చేస్తోంది. నాట్య విద్యను కేవలం ఒక కళగా కాకుండా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు వారసత్వంగా భావిస్తూ ఎంతోమంది చిన్నారులకు భరత నాట్యంలో శిక్షణ అందిస్తూ వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాట్యాభ్యాసంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా భావించే గజపూజ మహోత్సవం అనంతరం ఆరంగేట్రం కార్యక్రమం నిర్వహించడం ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు తమ నాట్య ప్రతిభను ప్రేక్షకుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాట్య గురువు శ్రీమతి సంధ్య మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను కాపాడుతూ, వాటిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో శివ నాట్య కళానిలయం నిరంతరం పనిచేస్తోందన్నారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి శాస్త్రీయ పద్ధతిలో నాట్య శిక్షణ అందించడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరునామలి శాలివాహన ట్రస్ట్ చైర్మన్ తిరునామలి రూపేష్ బాబు, విజయ్ కుమార్, బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. భారతీయ కళలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న శివ నాట్య కళానిలయానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. గజపూజ మహోత్సవం, ఆరంగేట్రం కార్యక్రమంలో చిన్నారులు సంప్రదాయ నృత్య వేషధారణలో అద్భుతమైన భరతనాట్య ప్రదర్శనలు ఇవ్వడంతో ఆలయ ప్రాంగణం కళా వైభవంతో కళకళలాడింది. విద్యార్థుల నాట్య ప్రదర్శనలను తల్లిదండ్రులు, కళాభిమానులు, స్థానికులు ఆసక్తిగా తిలకించి ప్రశంసించారు. భారతీయ సంస్కృతి, శాస్త్రీయ నృత్య సంప్రదాయాలకు నిలయంగా నిలుస్తూ.. భావితరాల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ.. శివ నాట్య కళానిలయం చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఊరేగింపులో డీజేలు, మద్యం, అశ్లీల నృత్యాలకు తావులేదు: ఎస్సై నాగరాజు**

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి:
ఆగిరిపల్లి ఎస్సై నాగరాజు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ప్రజా భూమి ప్రతినిధితో మాట్లాడుతూ మండలంలో వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతి లేకుండా మండపాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం సమయంలో నిర్వాహకులు, భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



ఊరేగింపులో డీజే వ్యవస్థను వినియోగించరాదని, మద్యం సేవించి పాల్గొనడం, మద్యం తీసుకెళ్లడం, అశ్లీల నృత్యాలు నిర్వహించడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, యువత సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరించినా, నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

# నిల్వ మాంసం విక్రయాలు పట్టించుకునేది ఎవరు?

**గొల్లపాలెంలో విచ్చలవిడిగా మాంసం దుకాణాలు. • నిఘాలేక ఇష్టానుసారంగా అమ్మకాలు**

**• ప్రధానరహదారిపై ట్రాఫిక్ అంతరాయం • నిత్యం ప్రజా జీవనానికి ఇబ్బందులు.**

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.
కాజులూరు మండలం గొల్లపాలెంలో నిల్వ ఉంచిన మాంసం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఇక్కడ పట్టించుకునే నాథుడు లేకపోవడంతో మరింతగా బహిర్గతంగానే మాంసం విక్రయాలు జరగడంతో ఎప్పుడు ఏవిధమైన ప్రమాదం ఏ రూపంలో వస్తుందోనని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంలో ప్రతిరోజు మాంసం ప్రియులకు ఇక్కడ వివిధ రకాల మాంసాహారాలు అమ్మటం పరిపాటి కాగా ఆదివారం వస్తే చాలు మరింతగా మాంసం ప్రియులు ఎగబడటంతో వాస్తవానికి మాంసాన్ని పరిశీలించే టైం కూడా ఇక్కడ మాంసం ప్రియులకు లేకపోవడంతో విక్రయిదారులు మరింతగా ఇదే అదునుగా నిల్వ ఉంచిన మాంసాన్ని అమ్మి సొమ్ములు చేసుకోవటం పరిపాటిగా కొనసాగుతుంది. అయితే ఈ మాంసం విక్రయాల్లో చనిపోయిన మేకలు, గొర్రెలు ,కోళ్లు తోపాటు, ఆరోగ్యంగాలేని వాటిని సైతం తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ



దుకాణాలపై తనిఖీలు లేకపోవడంతో విక్రయదారులు ఏది తెచ్చి అమ్మితే అదే కొనుక్కుంటూ వెళ్లడంతో విక్రయదారులకు మరింతగా ఇబ్బందులు లేకుండా కొనసాగుతూ వెళ్తుంది. ఇక్కడకు చుట్టుపక్కల పలు గ్రామాలకు చెందిన మాంసం ప్రియులు రావడం తీసుకెళ్లడంతో నిత్యం రద్దీగానే మాంసం దుకాణాలు ఉండటం పరిపాటౌవుతుంది. అలాకాకుండా ఇక్కడ ప్రత్యేకించి మార్కెట్ షెడ్లు ఉన్నచోట్ల అమ్మేలా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .అంతేకాకుండా ప్రధాన రహదారి వెంబడి మాంసం దుకాణాలు, చేపలు, కోళ్ల దుకాణాలు ఉండటంతో పక్కనే ఉన్న రక్షిత మంచినీటి పథకం ఉండడం కారణంగా చెత్తాచెదారం చెరువు వెనకాల వేయడంతో గ్రద్దలు, కాకులు కుక్కలు వాటిని మరో ప్రదేశం తీసుకువెళ్లి ఎక్కడపడితే అక్కడ పాడేయటంతో ఆ ప్రదేశాలు కంపు కొడుతూ ఉండటం ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందని ఆరోపిస్తున్నారు. కాకులు గ్రద్దలు ఈ చెత్తచెదారాన్ని సైతం దగ్గరలో గల పక్కనే ఉన్న రక్షిత మంచినీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో పాడేయటం నిత్య కృత్యంగా మారింది. దీంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీరు కూడా కలుషితమౌతోంది.ఇలాంటి మాంసం దుకాణాలపై అధికారులు నిత్యం నిఘాపెట్టి ఖచ్చితమైన స్వచ్ఛమైన మాంసాన్ని అమ్మేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ మాంసం విక్రయాలపై అధికారులు నిఘా లేకపోవడంతో గొల్లపాలెంలో విచ్చలవిడిగా దుకాణాలు వెలిశాయి. ముఖ్యంగా ఇక్కడ గొల్లపాలెంలో ప్రత్యేకించి మార్కర్ షెడ్డు ఉన్నప్పటికీ అక్కడ అమ్మకాలు తూతూ మంత్రంగా కొనసాగడం, కోటిపల్లి –కాకినాడ ప్రధాన రహదారి వెంబడి అడుగడుగునా విచ్చలవిడిగా వెలిసిన ఆక్రమణల్లో ఇటీవల కాలంలో మాంసం దుకాణాలతో పాటు పలు వాణిజ్య వ్యాపారాలు సైతం విచ్చలవిడిగా పెరిగిపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అలాగే ప్రస్తుతం ప్రజలకు జ్వరాలు ఎక్కువగా ఉండటంతో ఇలాంటి నిలవంచన మాంశాల ద్వారా ఎప్పుడు ఏప్రమాదం ముంచు కొస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ప్రజా జీవనానికి ప్రతీరోజూ ఇబ్బందులు గురవుతున్న పరిస్థితి నెలకొంది. పోలీసులకు సైతం ట్రాఫిక్ సమస్య శిరోభారంగానే తయారవుతుంది. సాయంత్రం అయితే చాలు ఈ ట్రాఫిక్ సమస్య మరింతగా ఎక్కువై రహదారి చోధకులకు ఇబ్బందులు కలిగిస్తుంది. ఇప్పటికైనా ఇలాంటి దుకాణాలపై అధికారులు నిఘాపెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయానికి భక్తుల విరాళాలు

**నిత్య అన్నప్రసాద వితరణకు రూ.1.50 లక్షలకు పైగా విరాళాల సమర్పణ.**

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలోని కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు ఉదారంగా విరాళాలు సమర్పించారు. రావులపాలెం వాస్తవ్యులు పడాల సూర్యనారాయణ రెడ్డి, ఉమ రాజా కుమారి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00,000 విరాళాన్ని శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సమర్పించారు.



అదేవిధంగా మండపేట వాస్తవ్యులు కె. రమేష్ చౌదరి, కె. అనంత లక్ష్మీ సత్యవతి దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.50,002 విరాళాన్ని సమర్పించి స్వామివారిపై తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు దాతలను సత్కరించి, వారి కుటుంబాలకు శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తుల సహకారంతో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుండటం హర్షణీయమని పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఆపదలో ఉన్న పేదలకు అండగా సీఎం సహాయ నిధి**

**34 మందికి రూ.38.87 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్.**

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి:
పేద ప్రజలకు వైద్య అత్యవసర పరిస్థితులు, అనుకోని ఆర్థిక ఇబ్బందులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.38.87 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల



సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు.
రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని సీఎం సహాయ నిధి మరింత బలపరుస్తోందన్నారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తమ క్లిష్ట పరిస్థితుల్లో అందిన ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కె గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్చంద్ర డైరెక్టర్ సలాది రమేష్, కె గంగవరం మండల జనసేన అధ్యక్షులు సిర్రా రాజకుమార్, మేడిశెట్టి సూర్యనారాయణ, రవ్వా భూషణం, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి సుభాష్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి స్పందిస్తూ ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి వ్యాఖ్యానించారు.

# పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత- డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, ప్రతినిధి,
వి.ఆర్.పురం.
పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని చింతూరు డిఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం చింతూరులో శ్రీ భాస్కర



విద్యానికేతన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డిఎఫ్ఓ, సిఐ గోపాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉందని, మట్టి గణపతి విగ్రహాలనే వినాయక చవితి పండుగకు ప్రతి ఒక్కరు వినియోగించాలని, మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలు వల్ల ఎటువంటి నష్టం ఉండదని, విద్యార్థులకు చిన్నప్పటి నుండే పర్యావరణం మీద అవగాహన కల్పించాలని కోరారు. పండుగలు శాంతియుతంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు తమ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సంతోష్ కుమార్, శ్రీ భాస్కర విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరసాని వేణుగోపాల్, ఎకడమిక్ కోఆర్డినేటర్ త్రివీణ, ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులు రమేష్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**వెబ్ డెవలపర్, టూ వీలర్ మెకానిక్ కోర్సుల్లో శిక్షణ**

**-- అనంతరం ఉపాధి అవకాశాలు**

**... జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, రమేష్ హాస్పిటల్ ఎదురు ఉన్న స్కిల్ హబ్‌లో ఇంటర్మీడియేట్, డిప్లొమా లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులకు వెబ్ డెవలపర్



కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణను ఉపాధి కల్పన అధికారి సి.మధుభూషణ్ రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతి, ఐటిఐ డిప్లొమా లేదా ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన అభ్యర్థులకు టూ వీలర్ మెకానిక్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు, శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల సెప్టెంబర్ 18 వ తేదీ లోపుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం వెంకట్ -- 9912137965, కిశోర్ -- 9985759304 నంబర్లను సంప్రదించాలని సూచించారు. యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత నైపుణ్య శిక్షణ పొందడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.

# సీడెడ్ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.
రావులపాలెం డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సీడెడ్ మట్టి వినాయక విగ్రహాలు, వినాయక వ్రత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. రావులపాలెం సంత మార్కెట్‌లోని వినాయకుని ఆలయం వద్ద ట్రస్ట్ అధ్యక్షుడు వల్లెం రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 800 వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సందడి



నెలకొంది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా రూపొందించిన మట్టి వినాయక విగ్రహాల వెనుక భాగంలో రంధ్రం ఏర్పాటు చేసి, నల్లమట్టితో తయారు చేసామని, అందులో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను నింపడం జరిగిందని, పూజ అనంతరం విగ్రహాలను ఇంటి పెరట్లో నిమజ్జనం చేస్తే మట్టిలోని విత్తనాలు మొలకెత్తి కూరగాయలు, ఆకుకూరలు అందిస్తాయని ట్రస్ట్ సభ్యులు ప్రజలకు వివరించారు. నాలుగేళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులు పర్యావరణహితంగా విత్తన వినాయక విగ్రహాలను రూపొందించి పంపిణీ చేయడంపై గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు. తొలి దశలో భాగంగా ఈ ఏడాది 800 సీడెడ్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు వల్లెం రాజేష్, ఉపాధ్యక్షుడు పిల్లా బాలకృష్ణ, ఫౌండర్ అండ్ సెక్రటరీ పిల్లా శ్రీదేవి తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, వచ్చే ఏడాది మరిన్ని విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కొన్ని వినాయక విగ్రహాల తయారీలో పర్యావరణానికి, ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలు ఉపయోగిస్తున్న నేపథ్యంలో ప్రజలు, పర్యావరణం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సహజసిద్ధమైన మట్టి విగ్రహాలను రూపొందించినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందం వీర వెంకట సత్యనారాయణ, కోట సోమేష్, జక్కంపూడి బాలాజీ, బోయిడి వెంకన్న బాబు (బద్రి), వల్లెం వెంకటకృష్ణ, ముత్యాల అంజి, కోరే తేజ సాయి తదితరులు పాల్గొన్నారు.

# డా.ఓలేటి ఉమా సరస్వతిని అభినందించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం,ప్రజాభూమి ప్రతినిధి:
మచిలీపట్నం లోని అతిథి గృహంనందు మంత్రి కొల్లు రవీంద్రను స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డీ ఓలేటి ఉమాసరస్వతి మర్యాదపూర్వకంగా కలిశారు.ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా స్టేట్ బెస్ట్ టీచర్



అవార్డును అందుకున్న ఉమా సరస్వతిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మచిలీపట్నం వాస్తవ్యులైన ఉమా సరస్వతి ఈ అవార్డును అందుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు మరిన్ని సేవలు చేసి విద్యాభివృద్ధికి పాటుపడవలసిందిగా తెలియజేశారు. శ్యామ్ గోల్డ్ అధినేత ధవళేశ్వరపు ఉమామహేశ్వరరావు ప్రముఖ న్యాయవాది పేరంబాకం దేవేంద్ర కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

# వైసిపి వాణిజ్య విభాగ అధ్యక్షులుగా

## -: యాళ్ళ పెదబాబు

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.
రామచంద్రపురం నియోజవర్గ వైసిపి వాణిజ్య విభాగ అధ్యక్షులుగా యాళ్ళ వెంకట రమణమూర్తి (పెదబాబు) నియమితులయ్యారు. కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామానికి



చెందిన పెదబాబు ని నియమించిన సందర్భంగా ఆయన నియమకాన్ని రామచంద్రపురం లో జరిగిన నియోజకవర్గ వైసిపి విస్తృత సమావేశంలో వైఎస్ఆర్సిపి పిఎసి సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు, పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, కాజులూరు మండలం జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు చేతుల మీదుగా ఐడెంటిఫికేషన్ కార్డును అందజేశారు. పెదబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తనకు అప్పచెప్పిన ఈ బాధ్యతను పార్టీ పట్ల బాధ్యతతో మనస్ఫూర్తిగా తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

సోమవారం, సెప్టెంబర్ 14, 2026




## తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని

# బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు బ్రహ్మాండం



**-నేడు అంకురార్పణ, విశ్వక్సేనుల ఊరేగింపు**
**-దేదీప్యమానంగా విరాజిల్లుతున్న ప్రధాన ఆలయం**
**-గ్రామం మొత్తం విద్యుత్తు దీపాలతో ప్రత్యేక అలంకరణ**

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు బ్రహ్మాండంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయం, మాడ వీధులు, పరిసర ప్రాంతాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్ కాంతుల్లో ఆలయ క్షేత్రం దేదీప్యమానంగా వెలుగుతూ భక్తులను ఆకట్టుకుంటోంది. ఆలయ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టిన పనులను స్వయంగా పరిశీలిస్తూ అధికారులు, సిబ్బందికి సూచనలు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, ఉత్సవాల నిర్వహణ, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, విద్యుత్ అలంకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయనతో పాటు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు కూడా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**నేడు అంకురార్పణ**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 6.20 గంటలకు అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను అలంకార మండపానికి తీసుకువచ్చి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించనున్నారు.సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మృత్సం గ్రహణం, సేనాధిపతి ఉత్సవం, యాగశాలలో అంకురార్పణ, శుద్ధి క్రతువులను ఆగమో క్తంగా నిర్వహించనున్నారు. అంకురార్పణలో భాగంగా నవధాన్యాలను నవపాలికల్లో నింపి స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు.

**మాడ వీధుల్లో విశ్వక్సేనుల ఊరేగింపు**

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు విశ్వక్సేనుల వారిని మాడ వీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లనున్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల ఉత్సవ కార్యక్రమాలు వైభ వంగా కొనసాగనున్నాయి. స్వామివారి వివిధ సేవలు, వాహన సేవలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.

**దశావతారాలు ప్రత్యేక ఆకర్షణ**

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన దశావతారాల విద్యుత్ కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. విద్యుత్ దీపాల వెలుగుల్లో దశావతారాల రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు పండు గ వాతావరణం కలిగేలా అలంకరణలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

**బ్రహ్మోత్సవ ఏర్పాట్లుపై చెవిరెడ్డి సమీక్ష**

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై ఆదివారం ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గ్రామస్తులు, ఆలయ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులను పర్యవేక్షించి పలు రకాల సూచనలు అందించారు.









## ఆకట్టుకుంటున్న 62 అడుగుల రెల్లి పేట వినాయక విగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో 62 అడుగుల ఎత్తు తో లాకు దిగువ రెండు పేటలో మట్టి వినాయక విగ్రహాన్ని అక్కడ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేశారు. మట్టితో ఏర్పాటు చేసిన అతిపెద్ద విగ్రహం కావడంతో పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఆకట్టుకుంటుంది. అదేవిధంగా చిన్న బజారు వద్ద గల బంగారు దుకాణాల సముదాయం వద్ద ఏర్పాటుచేసిన గోల్డ్ కోటింగ్ రంగుతో ఏర్పాటు చేసిన గోల్డ్ వినాయక విగ్రహం భక్తులకు అందంగా దర్శనమిస్తోంది. భక్తులు ఈ రెండు చోట్లకి వెళ్లి విగ్రహాలను చూచి వస్తున్నారు. వినాయక చవితినాడు అత్యంత ఘనంగా ఎక్కడ పూజలు నిర్వహిస్తామని ఆయా కమిటీల ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా జిల్లాలోని అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేసి సోమవారం నాటి నుంచి పూజలు నిర్వహించ దానికి సిద్ధం చేశారు సంబంధిత కమిటీ ప్రతినిధులు.

## తూపిలిపాలెం వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు

### ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో రంగంలోకి పాపారెడ్డి.. పార్కింగ్ మైదానం సిద్ధం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రతీరంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు చేపడుతున్నారు.తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, భారీ వినాయక విగ్రహాలతో వాహనాల్లో తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

**సొంత ఖర్చులతో విశాలమైన పార్కింగ్ మైదానం**

నిమజ్జనానికి వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని తూపిలిపాలెం సముద్రతీరం సమీపంలోని ఖాళీ ప్రదేశాన్ని జేసీబీల సహాయంతో శుభ్రం చేయించి విశాలమైన పార్కింగ్ మైదానంగా సిద్ధం చేశారు.ఇందుకు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి సొంత ఖర్చులు భరిస్తూ వాహనదారులకు సౌకర్యంగా ఉండేలా ఏర్పాట్లు చేయిస్తున్నట్లు తెలిపారు.

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు**

నిమజ్జన సమయంలో సముద్రతీరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ పాపారెడ్డి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వినాయక చవితి పండుగను జిల్లా ప్రజలందరూ సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల ప్రజలకు ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏర్పాట్లలో వాకాడు ఎస్సై నిఖిల్ బాబు, వైస్ ఎంపీపీ, తూపిలిపాలెం గ్రామ కాపులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటున్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : కలెక్టరు కె.వెట్రిసెల్వి



ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి, సౌభాగ్యాలతో జీవించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టరు కోరారు.







Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677